# జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ


**సామాన్యుడి అస్త్రం జనగామ** ఏమైల క ృష?వేణి పుట్టినరోజు సందరరేగా మైల క ృష?వేణి పుట్టినరోజు సందరరేగా నాని జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు ఈ సందరరేగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతు ఈరోజు జరుపుకుంటున్న మైల క ృష?వేణి కి జనగామ అమ్మ ఫౌండేషన్ టీం తరపున జన్మదిన శుభాకాంక్షలు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణలో లక్ష్యంగా జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు నిరంతరం తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ మన మానవత్వాన్ని చాటుకుంటున్నారని కొనియాడారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ



రవి, పండుగ నరేష్ మద్దెల కార్తీక్, పల్లె హరీష్, బీంగి నరసింహులు, ఎండి అఫ్రోజు, గోల్కొండ శ్రీను, గుణగంటి శివ, చింటూ, కొయ్యాడా విశ్వ, తదితరులు పాల్గొన్నారు

## ఊడెం కృషా?రెడ్డికి పుడమిపుత్ర అవార్డు..

గజ్వేల్ కి దక్కిన గౌరవం..



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** గజ్వేల్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృషా?రెడ్డి మంగళవారం పుడమిపుత్ర అవార్డును అందుకున్నారు. గాంధీ జ్ఞాన్ ప్రతిషా'న్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ హైద్రాబాద్ సంయుక్తంగా జాతీయ రైతు దినోత్సవం సందరరేగా మహాత్మా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సును నల్గొండ మండలం నక్రేకల్ కేంద్రంలో నిర్వహించారు. తక్కువ పెట్టుబడి తో కరివేపాకు తదితర పంటలను సాగు చేస్తూ అధిక దిగుబడులను పొందుతున్నందుకు ఉత్తమ రైతుకు అందించే పుడమిపుత్ర 2024 పురస్కారం గజ్వేల్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృషా?రెడ్డిని ఎంపిక చేశారు. మంగళవారం జరిగిన సదస్సులో తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చేతుల మీదుగా క ృషా?రెడ్డి పుడమిపుత్ర పురస్కారాన్ని అందుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో వినూత్న పద్ధతి ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించే రైతుల్లో స్ఫూర్తి పెంపొందించడానికి ఈ అవార్డులను అందిస్తారు. రైతులను ప్రోత్సహించడానికి అందించే పుడమిపుత్ర అవార్డు తనకు దక్కడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తనతో పాటు ఇతర రైతులకు కూడా ఇలాంటి అవార్డు సాధించడానికి సహకారాన్ని అందించనున్నట్లు ఈ సందరరేగా క ృషా?రెడ్డి తెలిపారు.

## ఆధునిక వ్యవసాయంతోనే అధిక దిగుబడులు

రాయచోటి

ఆధునిక పద్ధతులతో వ్యవసాయం సాగిస్తే అధిక దిగుబడులు వస్తాయని సంభే పల్లె మండల వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ తెలిపారు .మంగళవారం సంబేపల్లి గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ స్రవంతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. సంబేపల్లి సమీపంలో సాగుచేసిన ఉలవ పంటను వ్యవసాయ అధికారులు పరిశీలించారు .ఈ సందర్భంగా రైతులకు ఏవో కిషోర్ నాయక్ పలు సూచనలను, సలహాలను అందించారు .ఈ ఖరీఫ్ సీజన్ ఆశాజనకంగా సాగు కాకపోవడం దురదృష్టకరమన్నారు. సీజన్ ప్రారంభంలో వర్షాలు లేకపోవడంతో మండల వ్యాప్తంగా కేవలం 30 శాతం మాత్రమే పంటలు సాగుకు నోచుకున్నాయని తెలిపారు. వేరుశనగ ,కంది, అలసంద, అనప ఉలవ పంటలలో అరకొరగా వచ్చిన దిగుబడులు గత నెలలో కురిసిన వర్షపు జల్లులకు పూత పిందె రాలిపోయి దిగుబడులు కూడా అంతంత మాత్రమే వచ్చాయని వివరించారు .అయితే ఇటీవల కురిసిన వర్షాలకు బోర్లలోను,, చెరువులు ,కుంటల్లో నీటి మట్టాలు పెరగడంతో ఈ రబీ సీజన్ లో పంటలు విస్తీర్ణం పెరగవచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా ఆయకట్టు భూముల్లో, బోర్ల కింద వరి నాట్లు ప్రారంభమయ్యాయని చెప్పారు. వరిలో అధిక దిగుబడులను ఇచ్చే పొట్టి రకాల సరికొత్త వంగడాలను సాగు చేసుకోవాలని సూచించారు. పొట్టి రకాల వరి వంగడాలు వాతావరణ ప్రతికూల పరిస్థితులకు తట్టుకొని అధిక దిగుబడులు ఇస్తాయని తెలిపారు. సోనా మసూరి, ఎన్డీఆర్ఎల్ రకాలతో పాటు పూనమ్ తదితర వరి రకాలు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. సకాలంలో పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా పంటల ఎదుగుదలపై చీడపీడలు, తెగుళ్ల ప్రభావం ఎక్కువగా ఉంటుందని వీటిని వ్యవసాయ అధికారుల సూచనలతో నివారణ చర్యలు ఎప్పటికప్పుడు

## శరభవరం బాలికల హాస్టల్ నందు డ్రైనేజీ వ్యవస్థ తక్షణమే ఏర్పాటు చేయాలి

.పారా లీగల్ వాలంటీర్స్.

వ్యాధుల బారి నుండి విద్యార్థులను కాపాడాలి.

మురుగునీరు డ్రైనేజీ ద్వారా బయటికి వెళ్ళకపోవడంతో దుర్గంధం వెద జల్లుతుంది.



సామాన్యుడి అస్త్రం దేవీపట్నం,ఏఅల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండలం పరిధిలోని శరభ వరం ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల హాస్టల్ నందు 77 మంది విద్యార్థిన్లు చదువుకుంటున్నారన్నారు.ఈ విద్యార్థిన్లు హాస్టల్ నందు వాడిన మురుగునీరు మరియు వంట చేసిన తరువాత వాడిన మురుగునీరు డ్రైనేజీ ద్వారా హాస్టల్ నుండి బయటకు వెళ్లకపోవడంతో వెదజలడంతోపాటు దోమలుచేరి వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు కోతులు హాస్టల్లోకి వచ్చేస్తున్నాయి.కావున ప్రహరి చుట్టు సోలార్ పెన్సింగ్ ఏర్పాటు చేయాలని మరియు విద్యార్థిన్లు ఆడుకొనేందుకు ఆటస్థలం ఏర్పాటు చేయాలని విద్యార్థిన్లు పారా లీగల్ వాలంటీర్స్ ఈరోజు ఏర్పాటుచేసిన బాల్య వివాహాలు చట్ట విరుద్ధం అనే అంశంపై న్యాయ అవగాహన సదస్సు లో తెలియజేశారన్నారు.కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి శరభవరం ఆశ్రమ బాలికల పాఠశాల హాస్టల్ నందు ఉన్న డ్రైనేజీ మురుగునీరు బయటకు వెళ్లేందుకు వ్యవస్థ తక్షణమే ఏర్పాటు చేసి విద్యార్థినుల ఆరోగ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్స్ తెల్లం శేఖర్, యలగాడ నాగేశ్వరరావు,కారం రామన్న దొర, ఉపాధ్యాయురాలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో అండగా నిలిచిన నేత

పక్షవాతంతో చికిత్స పొందుతున్న టీడీపీ సీనియర్ కార్యకర్తను

పరామర్శించిన లిరాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్




**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** హై బీపీ కారణంగా పక్షవాతానికి గురై విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో చికిత్స పొందుతున్న టీడీపీ సీనియర్ కార్యకర్త, మాజీ కో ఆపరేటివ్ వైస్ చైర్మన్, అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం సంతారి పంచాయతీకి చెందిన టమికె నూకరాజును రాష్ట్ర జీసీసీ పరామర్శించారు. ఆసుపత్రికి చేరుకున్న వెంటనే బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి సమగ్రంగా తెలుసుకున్న శ్రావణ్ కుమార్, చికిత్సలో తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్ వైద్య అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం నూకరాజు కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి, ఈ కష్ట సమయంలో తెలుగుదేశం పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సుదీర్ఘ కాలంగా పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసిన సీనియర్ కార్యకర్త ఆరోగ్యం పునరుద్ధరించుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఆయన, మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైన వైద్య, ఆర్థిక సహాయం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సందరరేగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, "పార్టీ కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలం. వారి కష్టసుఖాల్లో అండగా నిలవడమే మా బాధ్యత" అని పేర్కొన్నారు. నూకరాజు త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌తో పాటు రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సాగర సుబ్బారావు, కొట్నాపల్లి మాజీ సర్పంచ్ వాసుదేవరావు, పార్టీ నాయకులు మల్లేష్ స్వామి, డాక్టర్ షాలిని, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పార్టీ పట్ల నిబద్ధత చూపిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని ఈ కార్యక్రమం మరోసారి చాటిందని నాయకులు తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్స్ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి.

జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ పాడేరు ఐటిడిఏ పిఓ

తిరుమణి శ్రీ పూజ



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** మండల రెవెన్యూ అధికారి, ఆర్డీవో లాగిన్ లో పెండింగ్ లో ఉన్నటువంటి మ్యుటేషన్స్ త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ పాడేరు, ఐటీడీఏ పీవో తిరుమణి పూజ ఆదేశించారు. మంగళవారం ఐటిడిఏ పీవో ఛాంబర్ నందు వీడియో కానారేన్స్ ద్వారా జిల్లా రెవెన్యూ అధికారులు, మండల రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశము లో ఆమె మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి మ్యూటేషన్స్, సర్వే సంబంధిత సమస్యలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు పెండింగ్ ఉన్నటువంటి భూ సంబంధిత సర్వేలపై సమీక్ష నిర్వహించడం ఉన్నటువంటి మ్యూటేషన్స్, రీసర్వే సంబంధిత సమస్యలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారం కాని సమస్యలను జిల్లా యంత్రాంగం ద ృష్టికి తేవాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలో రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ శత శాతం పూర్తి చేయాలనీ, పంపిణీలో వచ్చే అవాంతరాలను అధిగమించాలన్నారు. రెన్యువల్ కొరకు చౌక ధరల దుకాణాల సంబంధిత దస్త్రాలను ఆర్డీవో కార్యాలయానికి పంపించి అనుమతులు తీసుకోవాలన్నారు. స్మార్ట్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, తొలగింపు సమగ్ర సమాచారంతో చేపట్టాలన్నారు. పీ ఎం జన్ మన్ పథకంలో భాగంగా మంజూరైన గ ృహాలను త్వరగా పూర్తి చేసే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. గ ృహ నిర్మాణాలను నిరంతరం పర్యవేక్షించి, పూర్తి అయిన నిర్మాణాలకు బిల్లులు సకాలంలో మంజూరు చేయాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనుటలో ప్రభుత్వ రాయితీలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఇంచార్జ్ పివో శుభం నొక్వాల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, పాడేరు ఇంచార్జ్ ఆర్ డివో లోకేశ్వరరావు, వివిధ మండలాల రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు పోస్టర్ను ఆవిష్కరణ




**సామాన్యుడి అస్త్రం జనగామ** జెడ్ పి హెచ్ ఎస్ పల్లగుట్ట స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు పోస్టర్ను ఆవిష్కరించిన చిలుపూరు ఎంఈవో శ్రీ గోవర్ధన్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీ విజయ్ కుమార్, చిలుపూరు మండల శాఖ జనరల్ సెక్రటరీ గబ్బేట రమేష్ ,అధ్యక్షుడు దేవ్ సింగ్, ఉపాధ్యక్షుడు వేంకట రమణ, కోశాధికారి రవీంద్ర ప్రసాద్, జిల్లా ఆఫీస్ బేరర్ సభ్యులు డాక్టర్ బి వంశీక ృష? ఫిజికల్ డైరెక్టర్- హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాల మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం కాంప్లెక్స్ మీటింగ్ కు విచ్చేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు రాష్ట్ర విద్యా సదస్సు రావాలని చిల్పూర్ మండల శాఖ అధ్యక్షులు జాటోతు దేవ్ సింగి పిలుపునిచ్చారు

## సెయింట్ మేరీస్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు







**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ నందు గల సెయింట్ మేరీస్ పాఠశాలలో ముందస్తుగా ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ శ్రీ తుమ్మ రమేష్ రెడ్డి విచ్చేశారు. ఈ సందరరేగా వారు క్రిస్మస్ పండుగ నేపథ్యాన్ని విద్యార్థులు చదుకోవలసిన అవసరాన్ని విద్యార్థుల లక్ష్యాలను చదువును కష్టం తో కాకుండా ఇష్టంగా చదువుకోవాలని చదువుతో ఏదైనా సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ చిన్నారుల ఏసు ప్రార్థనా పాటలు, ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన ఏసు జననం ద ృశ్య రూపకం ఆంధ్యంతం అలరించింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జైమోన్, పాఠశాల పి. ఆర్. ఓ. రంగరాజు ప్రసాద్, జైపాల్ రెడ్డి రాజిరెడ్డి, ప్రమీల, నర్మద, శైలజ, షాలిం, గాంధీ, సంపత్, రమేష్ , అరుణ, కమల, విన్యా , మౌనిక, మరియం , అనూష , నాగరాణి , క్రాంతి పాల్గొన్నారు.

## నూతన అంబులెన్స్లను ప్రారంభించనున్న అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అరకు నియోజకవర్గంలో అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక ముందడుగు పడనుంది. పార్లమెంట్ నియోజకవర్గ అభివ ృద్ధి (ఎంపీ) నిధుల ద్వారా అరకు ఏరియా ఆసుపత్రి మరియు డుంబ్రిగూడ మండలానికి మంజూరైన నూతన అంబులెన్స్లను ఈ నెల 24వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటలకు అరకు నియోజకవర్గ శాసనసభ్యులు రేగం మత్స్యలింగం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం అరకు నియోజకవర్గం, అరకు వ్యాలీ మండల కేంద్ర పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరగనుంది. ఎంపీ నిధులతో సమకూర్చిన ఈ అంబులెన్స్లు గిరిజన ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు వేగవంతమైన వైద్య సహాయం అందించడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. అరకు, డుంబ్రిగూడ మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ అంబులెన్స్లను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం తెలిపారు. గిరిజన, మారుమూల ప్రాంతాల్లో రవాణా సమస్యల కారణంగా వైద్య సేవలు ఆలస్యం కాకుండా ఉండేందుకు ఈ చర్య ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అరకు వ్యాలీ, డుంబ్రిగూడ మండలాలకు చెందిన జడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నేతలు, జిల్లా మరియు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అరకు నియోజకవర్గంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రజలకు మరింత భరోసా కల్పించనుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

